దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం , 2 - 4 -2026

# పాల్వంచలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

## పట్టువస్త్రాలు సమర్పించిన భట్టు మంజుల మురళి దంపతులు





**తొలిసమయం, పాల్వంచ, ఏప్రిల్ 01 :**
అయ్యప్పస్వామి దయతో అంతా మంచే జరగాలని, ఆయన ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు భట్టు మంజుల అన్నారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో బుధవారం శ్రీ హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు భట్టు మంజుల మురళి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పంచామృతం అభిషేకాలతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల మాట్లాడుతూ అయ్యప్పస్వామి దయతో అంతా మంచే జరగాన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిరసిస్తూ పెబ్బేరు మండల కేంద్రం సుభాష్ చౌక్ లో బ్లాక్ డే నిరసనలు



**తొలి సమయం పెబ్బేరు ఏప్రిల్ 1**
కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయమని హామీ ఇచ్చారు, తెలంగాణలో రాష్ట్రంలో కూడ అమలు చేయమని అసెంబ్లీలో హామీ ఇవ్వాలి. సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజుకార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో కార్మికుల ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు మాట్లాడుతూకార్మిక హక్కులను హరించే 4 లేబర్కోడ్లురద్దుచేయాలన్నారు.విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కార్మికులకు హామీ ఇచ్చారు, తెలంగాణలో రాష్ట్రంలో కూడ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ, పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా సిద్ధపడి ఉన్నారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకటయ్య సిఐటియు మండల కన్వీనర్ ఉషన్న ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవమ్మ సిఐటియు నాయకులు మన్నెం హమాలీ సంఘం నాయకులు బిసన్న రాజు, నాయకులు రమాదేవి సుజాత సుగుణ చిన్నమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.